ఇన్‌చార్జి ఎస్పీగా రామేశ్వర్

నాగర్‌కర్నూల్, అక్టోబర్ 12: నాగర్‌కర్నూల్ జిల్లా ఇన్‌చార్జి ఎస్పీగా అదనపు ఎస్పీ రామేశ్వర్ గురువారం బాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ పనిచేసిన మనోహర్ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో బదిలీ కావడంతో ఆయనస్థానంలో అదనపు ఎస్పీగా ఉన్న రామేశ్వర్‌కు ఇన్‌చార్జి బాధ్యతలు అప్పగించారు.

ఇంధనం ఆదాపై చిత్రలేఖన పోటీలు

◆ డీఈవో గోవిందరాజులు

నాగర్‌కర్నూల్, అక్టోబర్ 12: నానాటికి తరిగిపోయే ఇంధన వనరులను సంరక్షించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని, ఇంధన పొదుపుపై ప్రతి విద్యార్థికి అవగాహన తప్పనిసరిగా ఉండాలనే ఉద్దేశంతోనే భారత విద్యుత్ శాఖ, జాతీయ థర్మల్ విద్యుత్ పవర్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నాగర్‌కర్నూల్ జిల్లాలోని విద్యార్థులకు చిత్రలేఖన పోటీలను నిర్వహించనున్నట్లు డీఈవో గోవిందరాజులు గురువారం ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ తదితర రకాల యాజమాన్య పాఠశాలల్లో 5వ తరగతి నుంచి 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు జాతీయస్థాయిలో పెయింటింగ్ పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు.1.‘ పర్యావరణహిత జీవనశైలి, 2.ప్రకృతిని పరిరక్షించి పుడమిని కాపాడుకుందాం’ అనే అంశాలపై పెయింటింగ్ ఉంటుందన్నారు. 5, 6, 7 తరగతుల విద్యార్థుల కేటగిరి–ఎ గాను, 8, 9, 10వ తరగతుల విద్యార్థులు క్యాటగిరి–బి గాను పాఠశాల స్థాయిలో పెయింటింగ్ పోటీలు నిర్వహించి అత్యుత్తమైనటువంటి రెండు పెయింటింగ్‌లను రాష్ట్రస్థాయికి ఎన్.టి.పి.సి లిమిటెడ్ దక్షిణ ప్రాంతం నోడెల్ అధికారి కవాడిగూడ సికింద్రాబాద్ అడ్రస్‌కు అక్టోబర్ 25వ తేదీలోగా పంపించాలని తెలిపారు. విద్యుత్, ఇంధనం ఎంతో విలువైనవని, 365 రోజులు వాటిని జాగ్రత్తగా ఎలా వాడుకోవాలో విద్యార్థులకు తప్పనిసరిగా సైన్స్ ఉపాధ్యాయులు వివరించాలని కోరారు. మరింత సమగ్ర సమాచారానికై జిల్లా సైన్స్ అధికారి కృష్ణారెడ్డి(9989921105)ని సంప్రదించాలన్నారు.

ఎన్ఎంఎంఎస్ దరఖాస్తుకు నేడు చివరితేదీ

నాగర్‌కర్నూల్, అక్టోబర్ 12: జిల్లాలోని ప్రభుత్వ జిల్లా పరిషత్, ఎయిడెడ్ పాఠశాలల్లో చదువుతున్న 8వ తరగతి విద్యార్థులు 2023–24 విద్యా సంవత్సరానికిగానూ నేషనల్ మీన్స్‌కంమెరీట్(ఎన్ఎంఎంఎస్) స్కాలర్‌షిప్ పొందుటకు ఎంపిక పరీక్షను రాయాలనుకునే విద్యార్థులు ఈనెల 13వ తేదీలోగా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని డీఈవో గోవిందరాజులు తెలిపారు. సంబంధిత వివరాలు http//bse.telangana.gov.in వెబ్‌సైట్‌లో చూడాలన్నారు. ఆన్‌లైన్ చేసిన ఫారాలను, సంబంధిత ధృవపత్రాలను జతచేసి ఈనెల 16వ తేదీలోగా జిల్లా విద్యాధికారి కార్యాలయంలో అందజేయాలని సూచించారు. పరీక్షను డిసెంబర్ 10వ తేదీన నిర్వహిస్తారని తెలిపారు.

పోలింగ్ కేంద్రానికి వెళ్లలేని వారికి పోస్టల్ బ్యాలెట్

తెలకపల్లి, అక్టోబర్ 12: పోలింగ్ కేంద్రానికి వెళ్లలేని వృద్ధులు, దివ్యాంగులకు పోస్టల్ బ్యాలెట్‌ను ఇవ్వనున్నట్లు తాసీల్దార్ మురళీమోహన్ ప్రకటనలో తెలిపారు. 80ఏండ్లు దాటిన వృద్ధులు పోలింగ్ కేంద్రానికి రాలేని స్థితిలో ఉన్న దివ్యాంగులకు ఓటు హక్కు కోల్పోకుండా ఉండడానికి ఎన్నికల అధికారులు ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. వారి కోసం ప్రత్యేక వాహనం పెట్టి పోస్టల్ బ్యాలెట్‌ను సమకూర్చనున్నట్లు వివరించారు. మండలంలోని వివిధ గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాల్లో పరిశీలించినట్లు పేర్కొన్నారు. గతనెల 20వ తేదీ తర్వాత ఓటరు నమోదు కోసం దరఖాస్తు చేసుకున్న వారి పేర్లను ప్రకటిస్తామని తెలిపారు.

సమర్థవంతంగా విధులు నిర్వర్తించాలి

- పేపర్లలో వార్తలు, ఎలక్ట్రానిక్ మీడియాలో ప్రకటనలపై నిఘా ఉంచాలి
- ఫిర్యాదులకు కంట్రోల్ రూమ్, టోల్‌ఫ్రీ 1950
- డీపీఆర్‌వోతో చర్చించిన ఎన్నికల అధికారి ఉదయ్‌కుమార్

మీడియా సెంటర్ ప్రతినిధుతో మాట్లాడుతున్న కలెక్టర్ ఉదయ్‌కుమార్

నాగర్‌కర్నూల్, అక్టోబర్ 12: అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో నాగర్‌కర్నూల్ కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన మీడియా సెంటర్‌ను గురువారం సాయంత్రం కలెక్టర్ ఉదయ్‌కుమార్ సందర్శించారు. పేపర్లు, వార్తలు, ఎలక్ట్రానిక్ మీడియాలో వచ్చే ప్రకటనల నిర్వహణపై డీపీఆర్వోతో కలెక్టర్ చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కలెక్టరేట్‌లోని జీ–1లో ఏర్పాటు చేసిన ఈ మీడియా సెంటర్‌లో మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ సెల్(ఎంసీఎంసీ)లు ఉంటాయన్నారు. అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించిన సమగ్ర సమాచారం ఎప్పటికప్పుడు మీడియా సెంటర్ ద్వారా ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాకు అందించాలని ఎంసీఎంసీ సభ్యులకు సూచించారు.

ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లాస్థాయిలో మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ బాధ్యతలు నిర్వహించాలని ఆదేశించారు. ఎంసీఎంసీ కమిటీ ద్వారా చెల్లింపు వార్తలను గుర్తించడం, ప్రచురణ, ముందస్తు అనుమతి లేకుండా ప్రకటనలను ప్రసారం చేయడం, సంబంధిత అభ్యర్థి ప్రచార వ్యయంలో వాటిని లెక్కించడం, సోషల్ మీడియాలో రాజకీయ పార్టీల ప్రకటనలకు సకాలంలో ఆమోదం తెలపాలన్నారు. శాటిలైట్ ఛానెల్స్‌లో వచ్చే వార్తలను పూర్తిస్థాయిలో రికార్డు చేయాలని కలెక్టర్ సూచించారు. వార్తా పత్రికలు, ఈ–పేపర్‌లు, టెలివిజన్ చానెల్‌లు, స్థానిక కేబుల్ నెట్‌వర్క్‌లు, సోషల్ మీడియా, మూవీహౌస్‌లు, ఎస్ఎంఎస్‌లతోపాటు ఇతర ఆడియో–వీడియో విజువల్ మీడియాలతో సహా ప్రకటనలను ఎంసీఎంసీ నుంచి ముందస్తు అనుమతి పొందిన తర్వాత మాత్రమే విడుదల చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. సోషల్ మీడియాలో వచ్చే పోస్టులపై ప్రత్యేక దృష్టి సారించాలని, ఎన్నికల ప్రవర్తనా నియమావళి అతిక్రమించిన పోస్టులపై చట్ట ప్రకారం చర్యలు ఉంటాయని కలెక్టర్ తెలిపారు.

కంట్రోల్ రూమ్, టోల్‌ఫ్రీ 1950

శాసనసభ ఎన్నికల సందర్భంగా సంబంధిత ఫిర్యాదుల కోసం కంట్రోల్ రూమ్‌తోపాటు టోల్ 1950 ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఇది 24 గంటలు అందుబాటులో ఉంటుందన్నారు. ఎన్నికల ఫిర్యాదుల కోసం ఈ టోల్‌ఫ్రీ నెంబర్‌ను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించడంలో మీడియాదే కీలకపాత్ర అన్నారు. ఎన్నికలకు సంబంధించిన ఎలాంటి సమాచారమైనా అధికారుల దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ సూచించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కుమార్ దీపక్, డీపీఆర్‌వో సీతారామ్, డిఆర్డిఏ నర్సింగరావు, ఎంసీఎంసీ కమిటీ సభ్యులు కౌశల్ కిశోర్‌పాండే, శ్రీధర్, హర్షద్, ఎన్నికల సిబ్బంది, లక్ష్మణ్, వెంకటయ్య, పాషా,శ్రీను సోషల్ మీడియా సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత

బిజినేపల్లి, అక్టోబర్ 12: నాగర్‌కర్నూల్ జిల్లా కోర్టులో పనిచేస్తున్న న్యాయవాది రామకృష్ణ వైద్య ఖర్చుల నిమిత్తం సీనియర్, జూనియర్ న్యాయవాదులు రూ.లక్ష ఆర్థిక సాయం గురువారం అందజేశారు. న్యాయవాది రామకృష్ణకు ఇటీవల బ్రెయిన్ స్ట్రోక్ రావడంతో హైదరాబాదులోని ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్పించారు. అనంతరం వారం తర్వాత నుంచి డిశ్చార్జ్ కావడంతో స్వగ్రామం పాలెంలో ఉంటున్నాడు. కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు రాజశేఖర్, రాధాకృష్ణ, శ్రీనివాసులుగుప్తా, బార్ అసోసియేషన్ కార్యదర్శి పర్వత్‌రెడ్డి, కాంతారావు, శేఖరయ్య, రాంచందర్, జూనియర్ న్యాయవాదులు కృష్ణ, బంగారయ్యగౌడ్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

Before the Hon'ble Arbitrator / Dy. Registrar of Chits at Mahabubnagar
ARB. Claim No.256 of 2022

Between
SHRIRAM RAGHAVENDRA CHITS (P) Ltd.
BR. Mahabubnagar ... Disputant
And
A. Krishna and others ...Opponents

To
NOTICE

1) A. Krishna S/o A. Ramaiah, aged 35 years, Occ: Pro. Vasavi Catering & Snacks at Nagarkurnool, R/o H.No. 17-100, Nalavali road, Nagarkurnool town & dist.
2) D. Shyam Sunder S/o D. Darmaiah, aged 46 years, Occ: Police Constable No. 308, O/o Police Control Room at Bijinepally (V&M), Nagarkurnool (D), R/o H.No.5-6-23/A3, Shiva Shakthi Nagar, Near Shivalayam Temple, Mahabubnagar town & dist.
3) A. Sudhakar S/o A. Ramaiah, aged 41 years, Occ: Pro. Vasavi Catering & Snacks, at Nagarkurnool, R/o H.No. 17-100 Nalavali road, Nagarkurnool town & dist.
4) M.D. Maksood S/o Abdul Lateef, aged 37 years, Occ: Business, R/o H.No. 2-1, Santha Bazar, Nagarkurnool town & dist.

Opponents No.1 to 4

Take notice that the above Arbitration case filed by the Disputant to recover the chits dues under A.P. Chit Fund Act. and Rules of 2008 against you and others. You are avoiding the notice, hence we are publishing notice on you to appear before the Arbitrator H.No.7-5-108/2/A, back side of Telephone Exchange, Venkateshwara Colony, Mahabubnagar on **21-10-2023** at **11-30A.M.** for your appearance, in person or through an Advocate, in case you failed to appear before this Hon'ble Arbitrator the Claim will be decided ex-parte.

"By the order of the Arbitrator"
Mahabubnagar

S. MALLA REDDY Advocate
H.No.8-6-212, Padmavathi Colony,
Mahabubnagar . Cell No.9000002415

శ్రీశైల మల్లన్న హుండీ లెక్కింపు

శ్రీశైలం, అక్టోబర్ 12: శ్రీశైల భ్రమరాంబికా మల్లికార్జున స్వామి అమ్మవార్ల హుండీ ఆదాయాన్ని గురువారం లెక్కించారు. ఆలయ ప్రాంగణంలోని అక్కమహాదేవి అలంకార మండపంలో పటిష్ఠమైన నిఘా నేత్రాల మధ్య ఆలయ సిబ్బంది, శివసేవకులు ఉభయ ఆలయాల హుండీలతోపాటు పరివార ఆలయాల హుండీలను లెక్కించారు. 28 రోజులుగా స్వామి, అమ్మవార్లకు భక్తులు చెల్లించిన మొక్కులు, కానుకలు నగదు రూపంలో రూ.3,17,50,290 ఆదాయంగా వచ్చినట్లు ఈవో పెద్దిరాజు తెలిపారు. వీటితోపాటు 187 గ్రాముల బంగారం, 6 కేజీల 340 గ్రాముల వెండి ఆభరణాలతో పాటు యూఎస్ఏ డాలర్లు 243, ఆస్ట్రేలియా డాలర్లు 450, యూఏఈ దిర్హమ్స్ 15, కెనడా డాలర్లు 40, సింగపూర్ డాలర్లు 6, యూరోస్ 5 మొదలైన విదేశీ కరెన్సీ కూడా స్వామి అమ్మవార్లకు మొక్కులుగా భక్తులు హుండీలో సమర్పించినట్లు ఆలయ అధికారులు తెలిపారు.

నేటినుంచి దసరా సెలవులు

తిమ్మాజిపేట, అక్టోబర్ 12: దసరా పండగకు శుక్రవారం నుంచి ఈనెల 25 వరకు ప్రభుత్వం పాఠశాలలకు సెలవు ప్రకటించడంతో హాస్టల్‌లో ఉంటున్న విద్యార్థులు ఇండ్లకు పయనమయ్యారు. మండలకేంద్రంలో పలు హాస్టల్‌లో విద్యార్థినులు బుధవారం వెళ్లిపోయారు. కేజీబీవీ, బాలికల హాస్టల్‌లో విద్యార్థినులను తల్లిదండ్రులు తీసుకెళ్లారు. 12రోజులపాటు సెలవులు కావడంతో వారంతా ఉత్సాహంగా పయనమయ్యారు. దీంతో పాఠశాలలు, హాస్టళ్లు గురువారం సాయింత్రానికి మూతపడ్డాయి.

వేరుశనగ విత్తనాల పంపిణీ

బిజినేపల్లి, అక్టోబర్ 12: మండలంలోని ఆయా గ్రామాల రైతులకు జాతీయ ఆహార భద్రతా పథకం కింద వచ్చిన కదిరి లేపాక్షి 1812 రకం వేరుశనగ విత్తనాలని వందశాతం రాయితీతో గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి నీతి మాట్లాడుతూ మండలానికి 342 సంచులు వేరుశనగ విత్తనాలు వచ్చాయన్నారు. వీటిని మండలంలోని తొమ్మిది క్లస్టర్లకి సమానంగా ప్రతి క్లస్టర్‌కి 38 సంచులు చొప్పున ఇచ్చామన్నారు.

ఘనంగా బతుకమ్మ సంబురాలు

నాగర్‌కర్నూల్‌టౌన్, అక్టోబర్ 12: జిల్లా కేంద్రంలోని లిటిల్ ఫ్లవర్ పాఠశాలలో గురువారం బతుకమ్మ సంబురాలను అంగరంగ వైభవంగా ప్రిన్సిపాల్ ఫాదర్ రాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. దసరా సంబురాలలో పిల్లలు, ఉపాధ్యాయులు కలిసి బతుకమ్మ వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అందరికీ దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులతోపాటు విద్యార్థులు పాల్గొన్నారు.

తాడూరు మండలంలో..

తాడూరు, అక్టోబర్ 12: మండలంలోని ఆయా గ్రామాల్లోని పాఠశాలల్లో గురువారం బతుకమ్మ సంబురాలను ఉత్సాహంగా నిర్వహించారు. మండలంలోని తుమ్మల సూగూర్‌లో నిర్వహించిన సంబురాల కార్యక్రమంలో ఎంఈవో భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో హెచ్ఎంలు మల్లికార్జున్, ఉపాధ్యాయులు ప్రమోద్‌కుమార్, రాజేందర్ ఉన్నారు.

తిమ్మాజిపేట మండలంలో..

తిమ్మాజిపేట, అక్టోబర్ 12: మండలంలో బతుకమ్మ సంబురాలు ప్రారంభమయ్యాయి. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బతుకమ్మ సంబురాలను నిర్వహించారు. ఇంటినుంచి తీసుకొచ్చిన పువ్వులతో బతుకమ్మలను పేర్చిన బాలికలు, మహిళా ఉపాధ్యాయురాలతో కలసి సాంప్రదాయ పాటలతో బతుకమ్మలను వేశారు. సాయింత్రం వరకు పాటలతో అడిపారు. అనంతరం సమీపంలోని చెరువులో బతుకమ్మలను నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో జీహెచ్ఎం సత్యనారాయణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తుమ్మలసూగూర్‌లో బతుకమ్మ సంబురాలు

తిమ్మాజిపేటలో బతుకమ్మ వద్ద బాలికలు, టీచర్లు

నాగర్‌కర్నూల్‌లోని బతుకమ్మ సంబురాల్లో విద్యార్థులు

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PLOT FOR SALE

★కల్వకుర్తి నుండి జెడ్చర్ల హైవే ఫేసింగ్ ఉరుకొండ మండల్ గేట్ దగ్గర DTCP లేఅవుట్‌లో అన్ని డెవలప్‌మెంట్‌లతో ప్లాట్లు కలవు. Ph: 9603444402, 9966087871.
NT-310400

WANTED

★రామకృష్ణ గ్రూప్ Hyd, VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు, బేబి కేర్, ఇంటి/ వంటపని చేయుటకు వర్కర్స్ కావలెను. భో|| + వ|| + జీతం: 15–22 వేలు. ఏజెంట్లకు 5000/– కమీషన్. ఫోన్: 9281452833, 9281452844.
NT-320501-All

★మహబూబ్ నగర్ జిల్లాలో కొత్తగా ప్రారంభించే రియల్ ఎస్టేట్ కంపెనీలో కమీషన్ పై పనిచేయుటకు ఏజెంట్లు కావలెను. ఫోన్: 9491649333.
NT-310345

ప్రకటన

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

WANTED

★ సోనాలికా షోరూం శ్రీలక్ష్మీ ట్రాక్టర్స్ కల్వకుర్తిలో పని చేయుటకు సేల్స్‌మెన్లు, రిసెప్షనిస్ట్ (లేడీస్) కావలెను. Call +91 9059899575, 9885781835, 9398226899
NT-MBNR

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794